# సింగిల్ పేజీ కథలు

## థాట్ ఆఫ్ ది డే

"సమాజంలో విలువలు చ ్రపోయాయి. ఎల క్ట్రానిక్ మీడియా ప్రభావంలో కుటు బాలు కొట్టుకుపో తున్నాయి. సాంఘిక జీవనం స్వరూ మే పూర్తిగా మారి పోయింది. ఇప్పుడు ఆఫీసులో ఎ ుగురు కూర్చుని చర్చించుకుంటే అదేదో ఖచ్చితం టీవీ సీరియల్ తాలూకు చర్చే తప్ప మరే ప్రయ జనకరమయినదీ వుండదు. ఇలాంటి కృత్రిమత్వపు జీవితాన్ని పారద్రో లాలి. కుటుంబ సమస్యలకు పరిష్కా ాలు కూడా తెలీని అమాయకత్వంలో భార్యాభర్తలు ద్దరికం లేని జీవి తాల్ని సాగదీస్తున్నారు. అందుకే యి ాళ రిటైరవుతున్న మేనేజర్ లాంటి సహృదయులు, పె లు, సీనియర్ సిటి జన్‌లు యిప్పుడు విస్తృతంగా 'ఫ మిలీ కౌన్సిలింగ్'




లాంటి సెంటర్లు పెట్టి కుటుంబ న్నింటికి గైడింగ్ పర్సన్‌గా వ్యవహరిస్తే బాగుంటు ె" అంటూ ఆఫీసులో మేనేజర్ రిటైర్‌మెంట్ ఫంక్ష లో ఆవేదనాభరిత ఉపన్యాసమే చేశాడు వసంత్.

వసంత్ సహృదయుడు. సమ జంలో విలువల్ని కాపాడాలన్న తపన గలవాడు. అధ ుక జీవన విధానం గడుపుతున్న సనాతన ఆచార వ్య హారాల్ని, సంస్కృ తిని, సంప్రదాయాల్ని పరిరక్షించు వాలన్న ఆశయం కలవాడు. అందుకే ఆ ఆఫీసులో శా ాపరంగా ఉద్యోగ సంఘానికి కూడా నాయకత్వం వ స్తున్నాడు.

అయితే యిలా 'ఉపన్యాసాల ద్వారా ఎన్నిసార్లు ఉద్బోధిస్తే కరడుగట్టిన కాలప్రవాహంలో పరుగులు తీసే ఈ చుట్టూ ఉన్న మనుషులు మారగలరు. ఉద్యోగంలో కలిసి పనిచేసే పరిసరాల్లో ఆత్మీయానురాగాలు, సుహృద్భావ వాతావరణం సృష్టించగలం అను కుంటూ నిరంతరం ఆలోచిస్తుండేవాడు.

ఇలా ఉపన్యాసంలో విలువల్ని, సత్సంప్రదాయాల్ని విశ్లేషించి చెప్పినప్పుడు ఆ సభ అయిన వెంటనే అందరు మెచ్చుకోలుగా అభినందించేవారు. మళ్ళీ యధావిధిగా గుడిపూడి జంగాలుగా మరునాటి నుండి ఎవరి ప్రవర్తన వారిదే.

పెద్దబాల శిక్షను, నీతి శతకాల్ని, పంచతంత్రాల్ని చదువుకుని కష్టనష్టాలకోర్చి చదువుకున్న ఒకతరం, హాయిగా యివేవీ తెలీని కాన్వెంటు చదువుల్తో ఉద్యోగాలకొచ్చిన మరోతరం ఇలా రెండురకాల మధ్య అర్థం కాని అంతరాలతో, అంతరంగాలతో ఆ ఆఫీసు ఎప్పుడూ ఉరకలేసే సెలయేరులా సాగిపోతుంటుంది.

వసంత్‌లో ఏదైనా చేయాలన్న తపన పెరిగిపోతుంది. ఒకే ఒక్కక్షణంలో రోజువారీగా వారికో మంచి మాట ఏదైనా చెప్పాలని దానివల్ల దీర్ఘకాలంలో కొంత ప్రయోజనం కలుగుతుందని ఎంతో ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాకగానీ అతను ప్రశాంతంగా కునుకు తీయలేకపోయాడు.

మరునాడు అందరూ ఆఫీసు మెట్లెక్కేప్పుడే ఎదురుగా 'థాట్ ఆఫ్ ది డే' అనే సన్‌మైక్ బోర్డ్ వెలిసేలా చేసి దానిపై వేమన శతకం నించి వివేకానంద ఫిలాసఫీ వరకు, అన్నమయ్య నుండి అగథాక్రిస్టీ వరకు, కీట్స్ నుండి కృష్ణశాస్త్రి వరకు, చంద్రబాబు నుండి క్లింటన్ వరకు ఆయా సందర్భాల్లో వెలువరించిన మంచి కొటేషన్స్ రాయడం మొదలుపెట్టాడు. కొత్తలో వింతగా, తర్వాత్తర్వాత అలవాటుగా, కొన్నేళ్ళకు అది ఖచ్చితంగా చదవందే ఆఫీసులోకెళ్ళలేనంతగా ఆ 'థాట్ ఆఫ్ ది డే'లోని సూక్తిముక్తావళికి అడిక్ట్ అయిపోయారు.

ఇప్పుడు ఆఫీసంతా పచ్చదనం పరిశుభ్రంలా క్రొత్తదనం వెల్లివిరుస్తుంది. కేవలం సినిమాలు, సీరియల్స్ కబుర్లేగాక పుస్తకాలు, సాహిత్యం గురించిన చర్చలు కూడా విన్పిస్తున్నాయి. ఆదివారాలు స్పెషల్ టీవీ ప్రోగ్రాంకే కాక ఒకరి యిళ్ళకు ఒకరు కుటుంబాలతో వెళ్ళి ఎంజాయ్ చేసే ఫ్రెండ్లీ నేచర్ డెవలప్ అయింది. ఇప్పుడు ఒకరంటే ఒకరికి అభిమానం అల్లుకున్నాక ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ఫ్రెండ్లీ కల్చర్‌కు అలవాటయ్యారు. ఎప్పుడు ఎన్నెన్ని శతాబ్దాల క్రితమో పెద్దలు చెప్పిన మంచి మాటలకు ఎంత శక్తి వుందో 'థాట్ ఆఫ్ ది డే' బోర్డు నిరూపించింది. వసంత్ ప్రయోగం ఫలించింది.

**-పెరుగు రామకృష్ణ (నెల్లూరు)**

☆☆☆

"వెళ్ళొస్తానన్నయ్యా. పాప పెళ్ళికి తప్పక వస్తావు కదూ?" అతని గొంతులో నమ్మకంతో నిండిన కొండంత ఆశ.

"ఉంటాను బావగారు."

నా వెనుకగా నిలబడ్డ మావారితో చెప్పి "అక్కయ్యా! మీ ఇద్దరి రాకకోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటాం" నా రెండు చేతులు పట్టుకుని అర్థింపుగా అంది మా తోడికోడలు.

"పెద్దమ్మా, పెదనాన్నా, నా పెళ్ళికి మీరు రాకపోయారో చూడండి" చనువుతో కూడిన అధికారం. ఆప్యాయతగా తలనిమిరి చిన్నగా నవ్వాను. తనకదేమీ పట్టనట్టు అదోలా చూస్తుండిపోయారాయన.

మా మరిదిగారు, తోడికోడలు, వాళ్ళమ్మాయి వసుధ ఎక్కిన ఆటో నెమ్మదిగా కదిలిపోయింది. వీధి మలుపు తిరిగేవరకు చేయి ఊపుతూనే వుంది వసుధ. దూరమవుతూ మసక మసకగా కనబడసాగింది నాకా దృశ్యం. అప్రయత్నంగా నా కళ్ళనుండి కన్నీటిచుక్కలు టపటపా బుగ్గల మీద రాలాయి. హృదయం బరువెక్కింది. పైటచెంగుతో కళ్ళొత్తుకుని వెనుదిరిగాను. అంతవరకు నా వెనుకనే నిల్చున్న ఆయన కనబడలేదు. గబగబ ఇంట్లోకి నడిచాను. హాలులో కూర్చుని పేపరు చదువుతున్నారు. ఏ విధమైన భావం కన్పించలేదాయన ముఖంలో, తొలిసారిగా అన్పించింది.

'ఇంత పాషాణ హృదయం కల మనిషితో ఇన్నేళ్ళూ సహజీవనం ఎలా సాగించానా' అని నామీద నాకే